## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



చరకలు విలేకరి, కొడిమ్యాల, మే 2 : కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. కొడిమ్యాల, మల్యాల మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను శనివారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రం, గంగారం తండా, చెప్యాల గ్రామాల్లో, మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామాల్లో ఐకెపి, పిఏసిఎస్ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.ఈ పరిశీలనలో డీఎస్ఓ. జితేందర్ రెడ్డి, డి ఎం. జితేందర్ ప్రసాద్, మల్యాల, కొడిమ్యాల మండల తహసిల్దార్లు జి శ్రీనివాస్, నరేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


31వ వసంతంలోకి

# చరకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 03 మే 2026 పేజీలు : 8


# ప్రజల వద్దకే ప్రజాప్రభుత్వం



◆ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలి

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

చరకలు ప్రతినిధి, ధర్మపురి, మే 2 : ప్రజాప్రభుత్వంలో అధికారులు ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం శ్రీ లక్ష్మి నరసింహా గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నా యన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి గ్రామానికి అధికారులు చేరుకుని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాల న్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో వివిధ శాఖల అధికారులు గ్రామాల వారీగా పర్యటించి ప్రజల సమస్యలను నమోదు చేస్తున్నారన్నారు. రేషన్ కార్డులు లేనివారు, రహదారులు లేని గ్రామాలు,స్ట్రీట్ లైట్లు లేకపోవడం, తాగునీటి సమస్యలు, ఇతర మౌలిక వసతుల లోపాలు వంటి అనేక అంశాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు ప్రారంభించామని అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వం చేరుకునే విధంగా రూపొందించిన ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, ప్రతి సమస్యను సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి పంపించాలన్నారు. 2027 లో రానున్న గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సుమారు 450 కోట్ల అంచనాలతో ధర్మపురిలో పుష్కర ఘాట్లు ఇతర మౌలిక సదుపాయాల కోసం అంచనాలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని తెలిపారు. తొలి విడత టైర్ వన్ ద్వారా రూ.115 కోట్లు వి దుదల చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు ధర్మపురికి డిగ్రీ కాలేజీ మంజూరు చేయించామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ధర్మపురి నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అడ్మిషన్లు పొందాలని సూచించారు. గడిచిన రెండున్నర ఏళ్ల ప్రజా పాలనలో ధర్మపురి నియోజకవర్గంలోని 474 రైతులకు రైతు బీమా పథకం ద్వారా రూ.18 కోట్ల 7లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు భరోసా పథకంలో 1,21,851 మంది రైతులకు రూ 188 కోట్ల 48 లక్షలు అందజేసి నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 21, 917 మంది రైతులకు రూ.161 కోట్ల 82 లక్షల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గాల్లోని 124 మంది రైతులకు 54 లక్షల 35 వేల విలువైన వ్యవసాయ యంత్రాలను అందజేసినట్లు తెలిపారు. నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో 3104 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసి 139 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. గృహజ్యోతి పథకంలో 49వేల 444 మంది లబ్ధిదారులకు 200లోపు యూనిట్లకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నట్లు వివరించారు. చేయూత పెన్షన్ పథకం ధర 49వేల 299 మంది లబ్ధిదారులకు 10కోట్ల 97 లక్షల రూపాయలను జమ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో 2862 మందికి పదికోట్ల 91 లక్షలు రూపాయలు అందించినట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో 15,835 మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నామని వివరించారు. నియోజకవర్గంలోని రైతులు పండించిన దాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొను గోలు చేస్తామని హామీ ఇచ్చారు. ధర్మపురి నియోజకవర్గంలో మక్కజొన్న రైతులకు మద్దతు ధర చెల్లించడానికి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నూటికి నూరు శాతం ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల

2లో

## గ్రామాల్లో పచ్చదనంపై దృష్టి పెట్టాలి

◆అధికారులు నిజాయితీ తో చిత్తశుద్ధితో పని చేయాలి

◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



చరకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2 : గ్రామాల్లో పచ్చదనంపై దృష్టి పెట్టాలని, అధికారులు నిజాయితీతో చిత్తశుద్ధితో పని చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ విరుపాక్షి గార్డెన్స్ లో జగిత్యాల నియోజకవర్గస్థాయి సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రత, హెల్త్, విద్య, వ్యవసాయం,యువత క్రీడలు, విద్యుత్, పిల్లల భద్రత, తదితర రంగాల్లో జరిగిన అభివృద్ధి పనుల కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల మున్సిపల్ రాయికల్ మున్సి పల్ వార్డు అధికారులు హాజరు శాతం లేకపోవడం పట్ల ఉన్నతాధికా రులు బాధ్యత వహించాల న్నారు.ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో పని చేయాలని,తాను విస్తృతంగా సేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చాన న్నారు.తన సేవలు మెచ్చి జగిత్యాల ప్రజలు తనను గెలిపించారని, అధి కారులు కూడా ప్రజల మనసు గెలుచు కోవాలన్నారు.ప్రజలు అధికారుల్ని వారు చేసిన సేవల్ని గుర్తుంచు కోవాలని,అధికారులు నిజాయితీతో చిత్తశుద్ధితో పని చేయాల న్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత మేర ఇబ్బందిగా ఉన్నా

2లో

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు

◆ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సభల ద్వారా భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తున్నాం

◆ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

◆ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కింద వేములవాడలో నియోజకవర్గ స్థాయి సభ నిర్వహణ...హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




చరకలు ప్రతినిధి సిరిసిల్ల మే 02 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద వేముల వాడలో నియోజకవర్గస్థాయి సభ శనివారం నిర్వహించగా,ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వీడియో పాటను ప్రదర్శించారు.జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పనులపై ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను ప్రదర్శిం చారు.నేతన్నలకు భరోసా కింద రూ. 4,06,500,కళ్యాణ లక్ష్మి చెక్కులు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల బాధ్యులకు శానిటరీ నాప్కిన్స్ ఇన్సినేటర్స్,దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు.మహిళా సంఘాల ఫుడ్ స్టాల్,వ్యవసాయ,ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్

2లో

## ప్రొసిడింగ్ పత్రాలను అందించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2 :** జగిత్యాల మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన పెంట లక్ష్మీ ఇటీవల ప్రమాదవశాత్తూ కరెంటు షాక్ తో మరణించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 50 వేల చెక్కును, 4 లక్షల 50 వేల బాండ్ ను వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఏడిఈ జవహర్ నాయక్, సర్పంచ్ లు ప్రకాష్, బొడ్డు దామోదర్, మాజీ ఎంపిటిసి శంకర్, నాయకులు బందేల శేఖర్, లక్ష్మీ రాజం, మాజీ సర్పంచ్ అంకం సతీష్,కోల శ్రీనివాస్,రవీందర్ రావు,సురేందర్ నాయక్, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా డి.శ్రీనివాస్



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, మే 2 :** మెట్ పల్లి మున్సిపల్ నూతన కమిషనర్ గా డి.శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు కార్యాలయ ఉన్నతాధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. కార్యాలయంలో సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన కమిషనరు మున్సిపల్ ఉన్నతాధికారులు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం డి.శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల సహకారంతో మెట్పల్లిని స్వచ్ఛ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. పట్టణంలో పారిశుద్ధం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తాను. ప్రజలకు మున్సిపల్ సేవలు వేగంగా అందేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన 'ఉపసర్పంచ్'



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 02 :** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తిమ్మాపూర్ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల్ 1వ టాపర్ గా,2అం టాపర్ గా నిలిచినటువంటి మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఈ రోజు మల్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్ రాగుల పర్శరాములు గౌడ్ గారు, 567 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచిన బి.మధుప్రియ గారిని ఈ రోజు శాలువా తో సత్కరించి, 2,000=00 రూపాయల నగదును అందజేయడం జరిగినది. అలాగే మండలంలో రెండో స్థానం లో నిలిచిన వి.అభినయ్ కుమార్ ను కూడా శాలువా తో సత్కరించి 1,000=00 నగదును అందించడం జరిగినది.అలాగే మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడోవ స్థానం లో నిలిచిన బి. తేజస్విని గారిని కూడా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో 8 వ వార్డు సభ్యుడు కర్నెబత్తుల మనోహర్ పాల్గొనడం జరిగింది.

# పార్థివ దేహాలను సందర్శించి నివాళులు అర్పించిన కేటీఆర్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 02 :** హైద్రాబాద్ లోని ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 16 వద్ద శంషాబాద్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆరుగురు సిరిసిల్ల వాసుల పార్థివ దేహాలకు ఉస్మానియా ఆసుపత్రిలో కేటీఆర్ సందర్శించి వారి మృత దేహాలపై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతులకు నివాళులు అర్పించిన బి



ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య,బి ఆర్ ఎస్ నాయకులు.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కుటుంబ సభ్యులు ఆరుగురు శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివ దేహాలకు పోస్ట్ మార్టం పూర్తి అయి శనివారం సిరిసిల్లకు చేరుకోవడంతో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మృత దేహాలను సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆగయ్యతో పాటురాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి ,కౌన్సిలర్ సభ్యులు ఆకుల స్వప్నకృష్ణ , గెంట్యాల శ్యామల శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మ్యాన రవి , పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నివాళులర్పించి సంతాపం తెలిపారు. బొల్లి రామ్మోహన్ ను ,ఆయన కుటుంబ బి ఆర్ ఎస్ నాయకులు సభ్యులను ఓదార్చారు.

# గ్రామాల్లో పచ్చదనంపై దృష్టి పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి...** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని,వారికి మద్దతుగా ఉండి పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.డ్రగ్స్ నిరోధకం విషయం లో ఈగల్ టీమ్ తన బాధ్యత విజయవంతంగా నిర్వహిస్తుందని,నేటి యువత దేశానికి వెన్నెముక అని అన్నారు.వైకుంఠ ధామాలు ,పల్లె ప్రకృతి పార్కుల పరిశుభ్రత గ్రామాల్లో పచ్చదనం పై సర్పంచులు, కార్యదర్శులు దృష్టి పెట్టాలని, డ్రైనేజీ నిర్మాణాలతో పాటు ఇంకుడు గుంతలు ఏర్పాటు పై దృష్టి సారించాలని, మురుగు నీరు చెరువులో కలవకుండా చూడాలని,ఇంకుడుగుంతలు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో తడిపొడి చెత్త వేరు గా ఇవ్వాలని, ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్లాస్టిక్ నివారణకు చర్యలు తీసుకోవాలని, లేకుంటే డంపింగ్ యార్డులు కూడా సరిపోవని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలు పట్టణ అభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం ఉండేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో 78వేల కుటుంబాలకు ఉచిత కరెంట్ అందుతుందని, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ అధికారులు ఎంపీడీవోల సహకారంతో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యక్రమ షెడ్యూల్ ను తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, ఆత్మ చైర్మన్ కాటి పెల్లి గంగా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సమీంద్ర వాణి శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, జిల్లా, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు,సర్పంచులు, కౌన్సిలర్ లు ఉప సర్పంచ్ లు మహిళ సమాఖ్య సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు

**మొదటి పేజీ తరువాయి...**పామ్ ఉత్పత్తులు, సన్న వరి సాగు, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి కేంద్రం, పోషణ మాసం, బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల స్టాళ్లను పరిశీలించి..వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ..రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో గ్రామంలో గ్రామ సభలు,మండల స్థాయిలో సభలు పూర్తి చేసుకొని నియోజకవర్గ స్థాయిలో సభలు ఏర్పాటు చేశామని తెలిపారు.భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తు న్నామని పేర్కొన్నారు .ఆయా సభల్లో గ్రామంలోని సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని, వారందరికీ అభినందనలు తెలియజేశారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని, సుమారు 10వేలకోట్ల రూపాయలు మహిళలకు ఆదా అయ్యాయని తెలిపారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణీ, ఆరోగ్య శ్రీ రూ.10లక్షల పెంపు,రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. మహిళా సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తున్నారని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, ముఖ్యమంత్రి రాజన్న ఆలయ అభివృద్ధి పై చిత్తశుద్ధితో ఉన్నారని వెల్లడించారు. వేములవాడ పట్టణ ప్రజల చిరకాల కోరిక రోడ్డు వెడల్పు చేస్తున్నామని తెలిపారు.కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, త్వరలోనే కుడి ఎడమ కాలువల నిర్మాణ పనులు చేయిస్తామని వివరించారు.మల్కపల్లి ప్రాజెక్ట్ లో ఈ వర్ష కాలంలో నీరు అవుతామని వెల్లడించారు.మల్కపేట రిజర్వాయర్ మిగతా పనులు పూర్తి చేస్తామని,మిడ్ మానేరు ముంపు గ్రామాల వాసుల సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వేములవాడ నియోజకవర్గంలో వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలు. .రైతు భరోసా 67, 810 మంది రైతులకు 162 కోట్ల 74 లక్షలు, రైతు రుణ మాఫీ 18,488 మందికి 369 కోట్ల 76 లక్షలు, ఇందిరమ్మ ఇండ్లు 2907 ఇండ్లు మంజూరు చేయగా, వివిధ దశల్లో ఉన్న ఇండ్లకు రూ. 146 కోట్ల 51 లక్షలు, మహాలక్ష్మి ఉచిత బస్సు కింద 2 కోట్ల జీరో టికెట్లపై రూ.80 కోట్లు ఆదా చేసుకున్నారు. మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ 58,314 సిలిండర్లు రూ. 500 లకే పంపిణీ చేయగా, రూ. 2 కోట్ల 91 లక్షలు ఆదా అయ్యాయి. 56,091 మందికి గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ సరఫరా అవుతుంది. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకుల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్,ఆర్డీఓ రాధాభాయి, సీపీఓ శ్రీనివాసాచారి,డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు,ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రజాప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి...** ద్వారా ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందుతూ, పారదర్శక పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజం లోని ప్రతి వర్గానికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగవంతంగా పరిష్కరించడం లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, గిరిజన మరియు బీసీ సంక్షేమ రంగాల్లో మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, వాటిని సమయానికి పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెంచాలన్నారు. మహిళలు, విద్యార్థులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మెట్పల్లి ఆర్డీవో నరసింహ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్,డిపివో భాస్కర్,ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు,మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లు,ఎంపిడివోలు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,కౌన్సిలర్లు, సర్పంచ్ లు,స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

#### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో

# ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి లక్ష్యాలను చేరుకోవాలి

### -అదనపు కలెక్టర్ బి.ఎస్. లత



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 02 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా శనివారం కోరుట్ల పట్టణం లోని సి.ఎం.ఆర్ గార్డెన్స్‌లో నియోజక వర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం కావాలంటే ప్రతి శాఖ పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తూ పనుల పురోగతిని నిరంతరం సమీక్షించాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమాల సందర్భంగా ప్రజల నుంచి వచ్చే వినతులను వెంటనే స్వీకరించి, అర్హులైన వారికి తక్షణ పరిష్కారం కల్పించాలని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబం ధించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంతో పాటు అర్హత ప్రమాణాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. భూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్ల వంటి అంశాలపై వేగవంతమైన పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఏ సమస్య ఉన్నా సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించాలని సూచించారు. అనంతరం బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ చైర్మన్ వసంత తిరుమల, జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 2 :** కొడిమ్యాల మండలం నల్లగొండ రైతు వేదికలో శనివారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎన్ సంధ్య కిషోర్ మాట్లాడుతూ రైతులకు సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి మరియు వివిధ వరి రకాల గురించి మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. వరి పంటలో నీటి తడులు పంట ఏ ఏ దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయవచ్చు అనే అంశం మీద రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను మరియు పంట మార్పిడి వల్ల కలిగే లాభాలు మీద అవగాహన కల్పించారు. డా. ఎన్ సాయినాథ్ మాట్లాడుతూ రైతులకు యూరియా మరియు ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు మరియు పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు. ఏఈవో శ్రీలత మాట్లాడుతూ రైతులు వరి కాల్చకుండా నేలలో కాలియదున్నాలని, పంట అవశేషల యజమాన్యం మరియు చీడ పీడల నివారణ కు వేసవిలో లోతు దుక్కులు దున్నలని సూచించారు. గ్రామ సర్పంచ్ మాలవిక, ఉప సర్పంచ్ జీ. శ్రీనివాస్ రెడ్డి, తిప్పాయి పల్లి సర్పంచ్ రాజేశం వరి మరియు మొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నరు.

## వడ దెబ్బతో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, మే 2 :** పట్టణ శివారులో అపస్మారక స్థితిలో పడి ఉన్న ఒక గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మెట్ పల్లి ఎస్సై పి.కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం సుమారు. 10.గంటల సమయంలో మెట్ పల్లి పట్టణం,రేగుంట గ్రామ శివారులో సుమారు 40 నుంచి 45 ఏళ్ల వయస్సు గల ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్ర వారం సాయంత్రం 7:30గంటల సమయంలో సదరు వ్యక్తి మృతి చెందాడు. తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ తగలడం వల్లే ఆ వ్యక్తి మరణించినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతునికి సంబంధించిన వివరాల కోసం పోలీసులు గాలించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి ఆచూకీ లభించలేదు. బంధువులెవరూ రాకపోవడంతో, మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో జవాన్గా పనిచేస్తున్న ఎండీ నిజాముద్దీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి భద్రపరిచారు. ఈ వ్యక్తికి సంబంధించిన బంధువులు లేదా వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్సై కిరణ్ కుమార్ కోరారు.

#### గ్యాస్ ధరల పెంపుతో

## సామాన్యుడి జేబుకు చిల్లు

### -మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2 :** వాణిజ్య ఎల్పిజి సిలిండర్ ధరను రూ.993 పెంచడం అన్యాయమని జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై రూ.993 పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో ఒక సిలిండర్ ధర రూ.3314కు చేరిందని, ఈ 2026 సంవత్సరంలోనే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 6 సార్లు పెంచిందన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధర విపరీతంగా పెరగడం వల్ల చిన్న హోటల్లో టిఫిన్ సెంటర్లు టీ స్టాళ్లు మూతపడి వాటిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నారన్నారు. కార్మిక దినోత్సవం రోజున సిలిండర్ ధరలు పెంచి మోడీ సామాన్యుల నడ్డి విరిచిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

## పెద్దమ్మ జాతర మహోత్సవం

#### -జాతరలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం మే (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవంలో శనివారం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవంలో అమ్మవారిని ఎమ్మెల్యే సంజయ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి జాతర ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జరిగే జాతరలు మన సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబిస్తాయని, ప్రజలు ఐక్యంగా కలిసే వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షులుగా రవీందర్



**చురకలు విలేఖరి,జగిత్యాల,మే 2 :** జగిత్యాల పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా చిట్ల రవీందర్ ఎన్నికయ్యారు. శనివారం జగిత్యాల జిల్లా సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరుగగా ఇందులో చిట్ల రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని జిల్లా అధ్యక్షులు తెలిపారు. జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన రవీందర్ పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూనే మున్నూరుకాపు సంఘంలో చురుకుగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం పటిష్టతకు పాటుపడుతానని, అందరి సహాయ సహాకారాలతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## కమిషనర్‌ను కలిసి ఎస్టియూ నాయకులు



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 2 :** జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కె.సత్యప్రణవ్‌ను శనివారం స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ను ఎస్టియూ నాయకులు శాలువాతో సన్మానించి డైరీని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరం హరికిరణ్, నాయకులు తిరుపతిచారి,వెంకటేష్,కృష్ణ,సరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తులపై కేసు నమోదు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2 :** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని గణేష్పల్లి శివారులో ఆప్టికల్ ఫైబర్ కేబుళ్లను కత్తిరించి ఆర్థికంగా నష్టపరిచినట్లు ఫిర్యాదుదారుడు అయిలా సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులపై సారంగాపూర్ ఎస్ఐ గీత కేసు నమోదు చేశారు. బాధితుడు అయిలా సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం గణేషపల్లి గ్రామ శివారులో అతనికి సంబంధించిన ఆప్టికల్ ఫైబర్ కేబుళ్లను జగిత్యాల పట్టణానికి చెందిన దుర్గ సిటికేబుల్‌కు చెందిన సిబ్బంది శేఖర్,కృష్ణ, రామ చంద్రంలు కత్తిరించి, రూ.60వేల నష్టం కల్గించారని పేర్కొన్నారు. వారిని ఈ విధంగా కేబుళ్లను ఎందుకు కత్తిరిస్తున్నారని ప్రశ్నించగా,దుర్గ సిటి కేబుల్ యాజమానులు మంద మల్లేశం గౌడ్, మంద శ్రావణ్ గౌడ్ చెప్పిన విధంగా తాము పని చేస్తున్నామని తెలిపినట్లు వివరించారు. ఈ విషయమై తాను సారంగా పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేశారని తెలిపారు.

# నాన్ క్రిమిలేయర్‌తోనే బీసీలకు న్యాయం



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 2** : నాన్ క్రిమిలేయర్ తోనే బీసీ లకు న్యాయం జరుగుతుందని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. శనివారం హరి నర్సయ్య, పుప్పాల నారాయణ పటేండ్ల భవన్లో జిల్లా టీబిసి జేఏ సీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన బిసిలకు నాన్ క్రిమిలేయర్ పై జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు, గతంలో తెలంగాణ వెనుక బడిన సంక్షేమ శాఖ జారీ చేసిన వివరణ ఉత్తర్వుల మేరకు ఉద్యోగుల జీత భత్యాలు, వ్యవసాయ ఆదాయాలు సాధారణ క్రిమిలేయర్ పరిమితికి మించి ఉన్నప్పటికీ ఓబీసి నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్ సంబంధించిన తహసీల్దార్లు జారీ చేయవచ్చని, తిరస్కరించ వద్దని కోరారు.ఈ సదస్సులో రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్, జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు పుప్పాల నర్సింగారావు, యువజన అధ్యక్షులు కూసరి అనిల్ కుమార్, జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు పంబాల రామ్ కుమార్, జిల్లా మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, సింగం పద్మ, పెన్ననర్ల జేఏ సీ జిల్లా అధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్, విద్యార్థి జేఏ సీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దొనూరి భూమాచారి, రైతు జేఏ సీ జిల్లా అధ్యక్షులు పుప్పాల కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు సన్మానం



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం మే (02)** : జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని గోధూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనాన్ని సృష్టించారు.ఈ సందర్భంగా మంచి మార్కులు సాధించి ప్రతిభను కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు శనివారం అభినందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని ప్రభుత్వ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగంలో గోధూరు పాఠశాల విద్యార్థిని గిన్నె ప్రణీత 578 మార్కులతో జిల్లా స్థాయి మొదటి ర్యాంకును సాధించగా, విద్యార్థినిని అభినందిస్తూ గ్రామ సర్పంచ్ బండి రాజేష్ పదివేల రూపాయలను నగదు బహుమతిగా అందించారు.ఇదే పాఠశాలకు చెందిన బోడ హర్షిణి 569మార్కులతో ఇబ్రహీం పట్నం మండల స్థాయి రెండవ ర్యాంకు ను సాధించింది.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు మాట్లాడుతూ,జీవితంలో ఎదగాలంటే ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకొని, వాటికోసం అహర్నిశలు కష్టపడుతూ, మనకు ఎదురయ్యే అడ్డంకులను తొలగిస్తూ,ముందుకు వెళ్లాలని,అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని, ఇందుకుగాను చదువు ఒక్కటే మార్గమన్నారు.విద్యార్థులను శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రాజేష్,ఉప సర్పంచ్ ఓంకారి లక్ష్మణ్, గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు

**-శ్రీ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 02** : రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు త్వరలో ఇళ్లస్థలాలు కేటాయించనున్నట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ధర్మపురినియోజకవర్గ ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో శనివారం నిర్వహించిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవ కార్యక్రమం లో మంత్రి పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కెటాయింపు అంశం చర్చకు వచ్చిందని జర్నలిస్టుల కు ఇళ్లస్థలాలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు.భక్తుల కోరిన కోరికలు తీర్చే లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడిఉన్నట్లు తెలిపారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ప్రత్యేక రథం తయారు చేయించాలని తనవంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఆలయంలో డైనింగ్ హాల్ నిర్మాణాని కి ఇప్పటికే రూ.15లక్షలు నిధులు విడుదల చేశామని మరో రూ. 10 లక్షలు నిధులు విడుదల చేసి డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తిచేయడానికి చర్యలు తీసుకో నున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలోఆలయ నిర్వాహకులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# హిందూ సమ్మేళన సమితి బైక్ ర్యాలీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 02** : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం ఉప మండల హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం సాయంత్రం నిర్వహించే హిందూ సమ్మేళనసమావేశంలో హిందూ బంధు వులు అధిక సంఖ్యలో పాల్గొనేందుకు బైక్ ర్యాలీ ద్వారా విస్తృత ప్రచారంతో పాటు వెల్గటూర్ గ్రామంలో కోలాటాలు, భజన బృందంతో ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రాలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన అధ్యక్షుడు బందెల రమేష్,బండారి గంగాధర్,ధర్మాజి గంగారాం, గట్ల రాజేందర్, గుంతశ్రీనివాస్,పవన్, వంశీ క్రిష్ణ,హనుమాన్ దీక్షాపరులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

## జిల్లా సంక్షేమ అధికారికి సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల,మే 2** : జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఆడెపు భాస్కర్ ను శనివారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ ఆడెపు భాస్కర్ మాట్లాడుతూ ఉద్యోగులందరు సమన్వయంతో పనిచేసి జిల్లాను ముందు వరుస లో ఉంచేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా నాయకులు సాహెద్ బాబు, రవీందర్, రవి కుమార్, రాజేశం, ప్రమోద్, పవన్, అయ్యూబ్, మమత, శైలజ, శ్రావణి, సరోజన, చంద్రమోహన్, నరేష్, ఆనంద్, రవి, లచ్చయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆంజనేయ విగ్రహానికి రెండు కిలోల వెండి బహుకరణ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మే 2** : మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో శ్రీ సీతరామాంజనేయ స్వామి దేవాలయంలో గల ఆంజనేయ స్వామి విగ్రహానికి వెండి కవచం కొరకై అదే గ్రామానికి చెందిన పుర్రె నరేష్-లక్ష్మి దంపతులు సుమారు రూ 6లక్షల విలువ గల 2కిలోల వెండిను కానుకగా బహుకరించారు.ఇందులో సర్పంచ్ చిట్యాల రాజారాం,ఉపసర్పంచ్ కసాడి తిరు పతి,చౌట్పల్లి అంజయ్య,దుద్దుల తిరుపతి, మగ్గిడి భూమారెడ్డి,కుంట భూమారెడ్డి, పుంద్రా నారాయణ, బండ శ్రీను, మహేష్,రాజు,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## డిసిపిఓను డిస్మిస్ చేసిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 2** : జిల్లా బాల సంరక్షణ అధికారిగా పనిచేస్తున్న ఎం. హరీష్ ను ఉద్యోగం నుండి డిస్మిస్ చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. హరీష్ ఒక మహిళా ఉద్యోగిని పట్ల అనుచిత ప్రవర్తన, లైంగిక వేధింపులు, అధికారం దుర్వినియోగం, హాజరు రికార్డుల్లో మార్పులు, కార్యాలయం నియమావళి ఉల్లంఘనలపైన వచ్చిన పలు ఆరోపణలు, రాష్ట్ర మహిళా కమిషన్ కు వెళ్లిన ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా లైంగిక వేధింపుల నిరోధక కమిటీ విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ కు నివేదిక అందజేశారు. ఉద్యోగులపై లైంగిక వేధింపులు, మహిళా ఉద్యోగులపై అనుచిత ప్రవర్తన, హాజరు రికార్డులలో మార్పు చేయడం, అధికార దుర్వినియోగం చేయడం, ఉన్నతాధికారులను చూపిస్తూ ఉద్యోగులపై ఒత్తిడి తేవడం తదితర ఆరోపణలపై లైంగిక వేధింపుల నిరోధక కమిటీ విచారణ జరిపి ప్రవర్తన మార్చుకోవాల్సిందిగా గతంలో హెచ్చరించి వదిలి వేసింది. అయితే ఆ కమిటీ హెచ్చరికలను బేకాతరు చేయడంతో పాటు ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తూ హాజరు రికార్డుల్లో మార్పులు చేయడం లాంటి చర్యలకు పాల్పడంతో మరోసారి లైంగిక వేధింపుల కమిటీ హరీష్ కు షోకాజ్ నోటీస్ జారీ చేసింది . అయితే కమిటీ ఇచ్చిన శోకాజ్ నోటీసు కు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో అతన్ని ఉద్యోగం నుంచి టెర్మినెట్ చేస్తూ ఆయన వద్ద ఉన్న ప్రభుత్వ రికార్డులు, ఆస్తులను తక్షణమే సంబందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ శనివారం ఆదేశాలు జారీ చేశారు.ఈ సంఘటన జిల్లా లో సంచలనం సృష్టించింది.

# క్రమశిక్షణ,శారీరక దృఢత్వం పోలీస్ శాఖకు మూలాధారం

## -వీక్లీ పరేడ్‌లో జిల్లా ఎస్పీ

**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 02 :** ఈ రోజు నిర్మల్ జిల్లా పోలీస్ ఆర్మ్‌డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయం నందు జిల్లాలోని సివిల్,ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్‌లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్,స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనని ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారపు కవాతు వల్ల సిబ్బందికి,శారీరక దృఢత్వంతో పాటు,ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి బాగా ఉపయోగ పడుతుందని,సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు



నిర్వహించడానికి మంచి అవకాశమని, అనునిత్యం కాపాడుకోవాలన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు.సిబ్బందికి చేయవలసిన విధులు,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది.ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న,డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించి పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. ప్రతిరోజుగా ఆరోగ్య తనిఖీ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు, సమయం దొరికినప్పుడు కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలని, క్రమశిక్షణతో కూడిన విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ పరేడ్ లో ఎస్పీ.జానకి షర్మిల తో పాటు ఇన్స్పెక్టర్ సమ్మయ్య, రిజర్వ్ఇన్స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్, రామక్రిష్ణ,ఎస్ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పదవ తరగతి ఉత్తీర్ణులకు ఘన సన్మానం

## -సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మహాదేవపూర్) మే 2 :** మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు ప్రేరణతో, కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భం గా విద్యార్థులను శాలువాలతో



సత్కరించి,వారి ప్రతిభను కొనియాడారు . మంత్రివర్యులు శ్రీధర్ బాబు సేవా భావం, విద్యాభివృద్ధిపై ఉన్న కట్టుబాటు మాకు ఆదర్శమని, అదే స్ఫూర్తితో గ్రామంలో విద్యార్థులను ప్రోత్స హించేందుకు ఈ సన్మానం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య తెలిపారు.మా గ్రామంనుండి వివిధ పాఠశాలలో విద్యను అభ్యశించి మంచి మార్కులతో ఉతీర్ణులైన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత విద్యను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ విజయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని విద్యార్థులు పేర్కొన్నారు.ఈ సన్మానం కార్యక్రమం గ్రామంలో విద్యకు ప్రాధాన్యతను తెలియజేస్తూ విజయవంతంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహేష్ ,ఉపసర్పంచ్ గోగుల రాజ మద్దులకృష్ణ, వార్డు సభ్యులు కన్నూరి పద్మ రవి, కుమ్మరి రాజమణి ఉపేందర్, సోన్నారి శ్యామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"

## -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 02 :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్ వేదికగా " ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక " నియోజక వర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ గీతాలాపనతో ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళిక




కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, విద్య, వైద్యం, అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించమని అన్నారు. వచ్చేవారం రైతు వారోత్సవాలు, తదితర కార్యక్రమాలు ప్రణాళిక అనుగుణంగా నిర్వహిస్తామని చెప్పారు.ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్, తదితర మరిన్ని నూతన పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో, డివిజన్ స్థాయిలలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు వివరించారు. దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉంటుందని చెప్పారు. ఇటీవల వెల్లడైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు.



# విద్యార్థుల కృషి అభినందనీయం

## -కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 2 :** మంథని మండలం కన్నాల హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య విద్యార్థులు,ఉపాధ్యాయులను అభినందించారు.గత రెండు సంవత్సరాలనుండి 100శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నందుకు,పాఠశాల ఉపాధ్యాయు లు చేస్తున్న కృషి చాలా గొప్పది అన్నారు.ఈ సంవత్సరం మంథని మండలం లో జిల్లా పరిషత్ పాఠశాల లో రెండవ టాపర్గా నిలిచి 545 మార్కులు సాధించి కన్నాల జడ్పీహెచ్ఎస్ మొదటి స్థానంలో నిలిచిన తస్మిరాను తల్లి,తండ్రి సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానం చేసారు.అలాగే శ్రీవన్, రాంచరణ్, అభిరుద్,వర్షిత్,అంజలి,అలీషా తదితరులు 500లకు పైన మార్కులు సాధించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఇంకా ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్, వార్డ్ మెంబెర్ కీర్తన, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# సింగాపురం వద్ద రోడ్డు ప్రమాదం యువకుడు మృతి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 2 :** హుజూరాబాద్ మండలం సింగాపురం వద్ద వరంగల్ కరీంనగర్ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో మండలంలోని జూపాక గ్రామానికి చెందిన కేతిరి విక్రం రెడ్డి యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం సింగాపురం సమీపంలో విక్రం రెడ్డి రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొంది . దీంతో విక్రమ్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీ 4వ ప్లీనరీ విజయవంతం చేయండి




**చురకలు ప్రతినిధి హుజురాబాద్, మే 2 :** హైదరాబాదులోని నెక్లెస్ రోడ్డులో ఉన్న జలవిహార్లో ఈనెల12 న ఉదయం 10 గంటలకు జరిగే తెలంగాణ జన సమితి (టీజేఎస్) పార్టీ4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు పిలుపునిచ్చారు.శనివారం హుజురాబాద్ పట్టణంలో ప్లీనరీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను పార్టీ నాయకు లతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో నిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి అని అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారధి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి ప్రజాపక్షాన నిలుస్తోందని ఆయన గుర్తు చేశారు.ధన ప్రవాహంతో సంబంధం లేని నైతిక రాజకీయాల కోసం టీజేఎస్ కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ వంటి మహనీయులు ఆశించిన తెలంగాణ పునర్ని ర్మాణమే మా లక్ష్యం.ఆ దిశగా అడుగులు వేస్తూ,పారదర్శక మైన పాలన కోసం ప్రజలను చైతన్యపరుస్తున్నామని ఆయన వివరించారు.ఈనెల 12వ తేదీన నిర్వహించ తలపెట్టిన 4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశానికి జిల్లా నుంచి కార్యకర్తలు, నాయకులు,మేధావులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ప్లీనరీ ద్వారా పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,పార్టీ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె సతీష్ యాదవ్,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్, నాయకులు సాయి పాల్గొన్నారు.

# హుజురాబాద్ మండలంలో.. "జయన్న ఫౌండేషన్" ఔదార్యం

**-ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జయన్న చేయూత**
**-పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు**
**-పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న గుడిపాటి శ్రీలత జయపాల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 2 :** నిరుపేద విద్యార్థులకు హుజురాబాద్ మండలం సింగాపురం గ్రామానికి చెందిన గుడిపాటి శ్రీలత జయపాల్ రెడ్డి దంపతులు అండగా నిలుస్తున్నారు. జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. "నేను నడిచి పాఠశాలకు వెళ్లాను.. నా పిల్లలు నడవకూడదు. నేను ప్యాడ్ లేకుండా ఎగ్జామ్ రాశాను.. నా ఊరి పిల్లలకు ఆ కష్టం రాకూడదు" అనే సంకల్పంతో జయన్న ఫౌండేషన్ కృషి చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటిన విద్యార్థులను శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ సమక్షంలో ప్రతిభావంతులకు నగదు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. అల్పాహారం నుంచి ఆటో ఛార్జీల వరకు.. కేవలం ఫలితాల తర్వాతే కాకుండా, పరీక్షల సమయంలోనూ విద్యార్థులు ఖాళీ కడుపుతో వెళ్లకూడదనే ఉద్దేశంతో ప్రతి విద్యార్థికి రూ. 700 నగదు సహాయం అందించి ఫౌండేషన్ చైర్మన్ జైపాల్ రెడ్డి దంపతులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.తాజాగా జరిగిన కార్యక్రమంలో 13 స్కూళ్లకు చెందిన 35 మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా నగదు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య అనేది ఒక ఇంటికి వెలుగునిస్తుందని, ఆస్తుల కంటే పిల్లలకు చదువునివ్వడమే గొప్ప సంపద అని అన్నారు. సర్కారు పాఠశాలల అభివృద్ధికి కూడా ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.వేసవి సెలవుల్లోగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మూత్రశాలల మరమ్మతులు, ఫ్యాన్లు, ఫర్నిచర్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని జయన్న ఫౌండేషన్ చైర్మన్ జైపాల్ రెడ్డి ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థినులకు ఏడాదికి సరిపడా శానిటరీ ప్యాడ్లను ఉచితంగా అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి శ్రీలత జైపాల్ రెడ్డిని అభినందించడంతోపాటు వారు చేస్తున్న సేవలను మనస్ఫూర్తిగా ప్రశంసించారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు

**-కోనరావుపేట మండలంలో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల,మే 02 :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కలగకుండా జిల్లా యంత్రాంగం తరపున ఏర్పాట్లు చేశామని, రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. శనివారం ఆయన కోనరావుపేట మండలం కొలనూర్, ధర్మారం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను,కనగర్తి గ్రామంలోని మారుతి,కనకదుర్గ, కొలనూర్ గ్రామంలోని సరస్వతి రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వేసవి కాలం దృష్ట్యా రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు సేకరించిన ధాన్యం,ట్యాబ్ ఎంట్రీ,తదితర వివరాలపై ఆరా తీశారు.సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.రైస్ మిల్లులను సందర్శించిన అదనపు కలెక్టర్ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లోడ్ చేసుకుని వాహనాలను తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించేలా చూడాలని ఆదేశించారు.మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఆన్‌లోడ్ చేయడంలో కాలయాపన చేయవద్దని హెచ్చరించారు. అనంతరం కోనరావుపేట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంకు వెళ్ళే దారిలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు.

# 30 వేల ఎకరాలకు భూహక్కు పట్టాలిస్తాం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**-సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు పట్టాల పంపిణీ**
**-నియోజకవర్గ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలి**
**-ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి,భూపాలపల్లి మే 02 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, జిల్లాలోని 30 వేల ఎకరాలకు సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు భూహక్కు పట్టాలు అందజేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల' నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతు సంక్షేమం,సాదా బైనామా భూములకు, పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీక రించారు.త్వరలోనే క్షేత్రస్థాయిలో సర్వే పూర్తిచేస్తాం.వైద్యం - విద్య జిల్లా ఆసుపత్రిలో రూ.12 కోట్లతో MRI, రూ.3.40 కోట్లతో CT స్కాన్ అందుబాటులోకి తెచ్చాం.రూ.200 కోట్లతో యంగ్ఇండియా ఇంటర్నేషనల్ మోడల్ పాఠశాల నిర్మిస్తున్నాం.ఉపాధి ఇప్పటికే జాబ్ మేళాల ద్వారా 2,700 మందికి ఉపాధి కల్పించాం.సింగరేణి సహకారంతో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నాం. కొడవటంచ దేవాలయాన్ని యాదగిరిగుట్ట తరహాలో అభివృద్ధి చేస్తాం. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ.. జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా సాగుతోందన్నారు. వైద్య శిబిరాలు, రోడ్డు భద్రతపై అవగాహన (అరైవ్... అలైవ్), రైతు వారోత్సవాలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతున్నామని తెలిపారు. అనంతరం నేతన్న భీమా కింద లబ్ధిదారులకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేయడంతో పాటు 'దత్తత సహాయ కేంద్రం' హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పీ నరేష్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రిపోర్టర్‌ను సన్మానించిన ఏటి యాదవ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 02 :** ఎల్లారెడ్డిపేట అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా మందటి మల్లేష్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయగా ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన అఖిలభారత యాదవ మహాసభ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఏటి యాదవ్ రిపోర్టర్ నెత్తెట్ల సురేష్ యాదవ్ ను శాలువా కప్పి సన్మానించి సమాజానికి ఉపయోగపడే వార్తలు రాయాలని సూచించారు. యాదవ్ వెంట అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒగ్గు బాలరాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

# హుజురాబాద్‌లో నేడు హనుమాన్ శోభాయాత్ర

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 2 :** హుజురాబాద్ పట్టణంలోని సువర్చలా సహిత ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం మంగళవారం జరుగుతుందని ప్రధాన అర్చకులు అవధానుల భాస్కర్ శర్మ, కార్యనిర్వహణాధికారి సుధాకర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, సాయంత్రం ఐదు గంటలకు పట్టణ ప్రధాన వీధుల గుండా శుభ యాత్ర జరుగుతుందని, ఆంజనేయ స్వామి దీక్ష తీసుకున్న భక్తులు అధిక సంఖ్యలో ఈ శోభాయాత్రలో పాల్గొంటారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఆయన చూపు.. ఇద్దరికి వెలుగులు..!

**- అనారోగ్యంతో వృద్ధుడు మృతి**
**- నేత్రాలను దానం చేసిన కుటుంబం**
**- అభినందించిన ఇద్దరు కార్పొరేటర్లు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 2 :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మారుతి నగర్‌కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు మేకల కొమురయ్య (90) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. మృతుని నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపునిచ్చేందుకు ఆయన కుటుంబ సభ్యులు ముందుకు రావడం ఆదర్శంగా నిలిచింది. కొడుకులు లింగయ్య, తిరుపతి, కూతురు మల్లక్క సమ్మతితో నేత్రదానం చేపట్టారు.సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కె.ఎస్. వాసు ఆధ్వర్యంలో శనివారం ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులు, స్థానికులు రెండు నిమిషాల మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఇద్దరు కార్పొరేటర్లు మేకల సమ్మయ్య యాదవ్, మేకల శారద కుటుంబ సభ్యులను అభినందించి వారికి ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ తరుపున అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం మహత్తరమైనదని, మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని పేర్కొన్నారు. అపోహలను విడిచిపెట్టి ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేత్రదాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, ప్రతినిధులు నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెల్ది కవిత అనంతరాములు, నల్లవెల్లి శంకర్, శశికళ, తాడబోయిన రాములు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప , సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి.మల్లికార్జున్, కజాంపురం జయప్రద రాజేందర్ అభినందించారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పెద్దపెల్లి జిల్లా ముందంజ

**-మే 6న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలి**
**-రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి**
**-ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 2 :** పెద్దపల్లి పట్టణంలోని బందంపల్లి స్వరూప గార్డెన్స్‌లో నిర్వహించిన పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ హర్ష,డిసిపి రామ్ రెడ్డి మరియు ఉన్నత అధికారులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కలిసి పాల్గొన్నారు. అనంతరం ఓదెల మండలం పోతకపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి పరీక్షల్లో గొప్ప మార్కులు సాధించిన విద్యార్థులను గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో పూర్తి స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచి 4 అవార్డులు సాధించిందని, ఓపీ సంఖ్య 280 నుండి 900కు మరియు మాసంలో ప్రసవాలు 40 నుండి 250కు పెరిగినట్లు పేర్కొన్నారు.కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఎం.ఆర్.ఐ స్కాన్, సీటీ స్కాన్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సేవలు ఉచితంగా అందిస్తున్నామని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చయ్యే చికిత్సను ఇక్కడ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్నారని చెప్పారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రం, డయాలసిస్, కార్డియాలజీ, 2డి ఎకో వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, వడ్డీరహిత రుణాలు,వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.ధాన్యం కొనుగోలులో ఎలాంటి కోతలు లేకుండా 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టాలని, వరి, మొక్కజొన్నలతో పాటు ఇతర పంటలను కూడా పండించాలని సూచించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం మక్కాజొన్న రైతులకు మద్దతు ధర ఇస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా మణులకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా,సన్న వడ్ల బోనస్ మరియు అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఆర్థిక సంక్షోభం లో ఉన్నా కూడా ప్రజలకు అందిస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్లు,మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఆర్డీవో,ప్రభుత్వ ఉన్నత అధికారులు మరియు కౌన్సిలర్లు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపాలిటీలు, గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించండి

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**
**-హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 2 :** హుజురాబాద్ నియోజకవర్గం లోని మునిసిపాలిటీలతో పాటు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డి అధికార యంత్రాంగానికి సూచించారు. హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 90 రోజుల కార్యక్రమంపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు సర్పంచులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు వెంటనే కేటాయించాలని, ఇళ్ల ఎంపికలో ఎమ్మెల్యేను కూడా భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వసతులు లేకపోవడం, మందుల కొరత తీవ్రంగా ఉండటంపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ అమృత్ పథకం కింద ఉన్న రూ.33 కోట్ల నిధులతో పనులు ఆలస్యం చేయకుండా, ఎమ్మెల్యే ప్రతినిధులతో సమన్వయం చేసుకుని వెంటనే ప్రారంభించాలని సూచించారు. హుజురాబాద్ క్యాంప్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్, మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలకు మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఇవ్వాలని అలాగే డ్రైనేజీ నిర్మించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వీణవంక మండలంలోని మామిడాలపల్లి -- కోర్కల్, నాగంపేట్, బూజునూర్ రోడ్ల మరమ్మతులు తక్షణమే ప్రారంభించాలని, కమలాపూర్ బస్టాండ్ మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇల్లంతకుంటలో మక్కల కొనుగోలు సెంటర్లు వెంటనే ప్రారంభించి రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని, ఇల్లంతకుంటలో నిన్న ప్రారంభించిన రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద శిలాఫలకం ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలకు మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని స్పష్టం చేశారు. నిరుపేద తల్లులకు ఉపయోగపడే కెసిఆర్ కిట్టు పథకాన్ని మళ్లీ ప్రారంభించాలని లేకుంటే పేరు మార్చి అయినా అమలు చేయాలని సూచించారు. హుజురాబాద్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని, ఎందుకు గాను ప్రభుత్వానికి ప్రత్యేక నివేదికలు సమర్పించాలని కోరారు. నేతన్న భద్రత పథకం కింద 5 కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున మొత్తం 25 లక్షలు అందజేశారు. ఆర్థిక పునరావాస పథకం కింద 2 కుటుంబాలకు ఒక్కొక్కరికి 75 వేల చొప్పున మొత్తం 1.50 లక్షలు అందజేశారు. ఏడుగురు అనాథ పిల్లలకు అనాథ సర్టిఫికెట్లు ఎమ్మెల్యే స్వయంగా అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని కోరారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు 2500, గ్యాస్ సిలిండర్ 500కి రైతు భరోసా కింద రైతులకు సంవత్సరానికి 15,000, వ్యవసాయ కూలీలకు 12,000 సహాయం, గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు పథకం కింద పేదలకు గృహ నిర్మాణానికి 5 లక్షల వరకు సహాయం, యువ వికాసం పథకం కింద నిరుద్యోగ యువతకు నెలకు 4,000 భృతి , వృద్ధులు, వికలాంగులకు 4,000 వరకు పెన్షన్ ఇవ్వాలని పేర్కొన్నారు. "ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి... ఆలస్యం అసలు సహించం" అని ఎమ్మెల్యే గారు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ వడ్డీ సాలమన్ రాజు, అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## డిజిపిని కలిసిన ఏసీపి పెద్దన్నకుమార్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 2 :** ఇటీవల డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను సిఐ నుండి ఏసిపి ప్రమోషన్ పొందిన పెద్దన్న కుమార్ శనివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ కు బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అంచెలంచలుగా డీజీపీ స్థానానికి నిబద్ధతతో స్వయంకృషితో ఆనంద్ ఎదిగారని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయన చేసిన కృషి గొప్పదని పెద్దన్నకుమార్ ప్రశంసించారు.

## నారద మహర్షి జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 2 :** కరీంనగర్ సమాచార భారతి ఆధ్వర్యంలో శనివారం రోజున దేవర్షి నారద మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తడిగొప్పుల శంకరయ్య జి ముందుగా దేవర్ష నారద మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు.మే 2 (వైశాఖ జేష్ట కృష్ణ పక్ష ప్రతిపద)న నారద జయంతిని ఆర్ఎస్ఎస్,విశ్వసంవాద కేంద్రం పాత్రికేయుల దినోత్సవంగా జరుపుకుంటుందని తెలిపారు.ముఖ్యంగా ముల్లోకాలను సంచరించి సమాచార వ్యాప్తి కోసం పనిచేసిన మొట్టమొదటి పాత్రికేయుడు నారద మహర్షి అని కొనియాడారు.నారదుడు సమాచారాన్ని ముఖ్యంగా లోక కళ్యాణం కోసం ఒక చోట నుండి మరొక చోటికి చేరవేసేవారని,ఈ నేపథ్యంలో వార్తలను సత్య నిష్ఠతో అందించే పాత్రికేయులకు ఆయనను ఆదర్శంగా భావిస్తారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా పంచ పరివర్తన్ విషయాలను సమాజంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తుందని వివరించారు.అలాగే దేశవ్యాప్తం గా హిందూ సమ్మేళన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు గీకురిశ్రీనివాస్, వేణుగోపాల్ , గజ్జెల హరికాంత్ లతోపాటు పలువురు ప్రాతికేయలు పాల్గొన్నారు.

## చేతి పంపుకు మరమ్మతులు చేయించిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 2 :** రామగిరి మండలం కల్వచర్ల ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద బోరింగ్ కు సర్పంచ్ వేళ్ళ శారద కుమారస్వామి ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల శ్రీ సీతారామ భక్త ఆంజనేయస్వామి ఆలయంలో ఉన్న బావిలో ప్రతి వేసవిలో నీటి నిల్వ లేకపోవడం గురించి హనుమాన్ భక్తులు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి కి తెలియజేశారు.ఈ సమస్యపై వెంటనే స్పందించిన సర్పంచ్ గారు ఆలయం బయట ఉన్న హ్యాండ్ బోర్ (చేతి పంపు)ను సత్వరమే మరమ్మతు చేయించి మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చారు.ఈ చేతి పంపు అందుబాటులోకి రావడం వల్ల ఆలయానికి వచ్చే భక్తులకు మాత్రమే కాకుండా గ్రామం మీదుగా వెళ్లే బాటసారులు, వాహనదారులకు కూడా తాగునీటి సౌకర్యం కలిగింది.ఈ సేవా కార్యక్రమంపై హనుమాన్ మాల ధరించిన భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ ని అభినందించారు.

# అంకెల్లో ఆత్మగౌరవం : జాతీయ వేదికపై తెలంగాణ సంక్షేమ వైభవం

**◆చింతన్ శివిర్‌లో తెలంగాణ మంత్రి అడ్లూరి గళం : సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం**




**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

భారతదేశ సామాజిక ముఖచిత్రంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వ సాధనకు నిర్వచనంగా నిలిచే సంక్షేమ పథకాల అమలు తీరుపై దేశవ్యాప్త చర్చకు హర్యానా రాష్ట్రంలోని చండీగఢ్ వేదికైంది. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "చింతన్ శివిర్--2026" సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల మంత్రులు, విధాన నిర్ణేతలు పాల్గొని తమతమ రాష్ట్రాల్లోని అభివృద్ధి నమూనాలను ప్రదర్శించారు. అయితే, ఈ జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమర్పించిన నివేదిక, చేసిన ప్రసంగం కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, ఒక చారిత్రాత్మక సామాజిక మార్పుకు దర్పణంగా నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, అవి లబ్ధిదారుల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పులను ఆయన విశ్లేషించిన తీరు జాతీయ మీడియాను ఆకర్షించడమే కాకుండా, 'తెలంగాణ సంక్షేమ నమూనా'ను దేశవ్యాప్తంగా చర్చాంశనీయం చేసింది. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అనుసరిస్తున్న "సమానత్వం -- సాధికారత -- స్వాభిమాన జీవితం" అనే త్రిసూత్ర ప్రాతిపదికన రూపొందిన ఈ సంక్షేమ ప్రస్థానం, ఓటు రాజకీయాలకు అతీతంగా సామాజిక విప్లవానికి ఒక సాధనంగా మారుతోందని మంత్రి తన ప్రసంగం ద్వారా నిరూపించారు.



రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా దృక్పథంలో వచ్చిన మౌలిక మార్పును ప్రతిబింబిస్తూ, గతంలో ఉన్న పేరును మార్చి "ఎస్సీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్"గా నామకరణం చేయడం వెనుక ఉన్న లోతైన ఆలోచనను మంత్రి విడమర్చి చెప్పారు. ఇది కేవలం నామమాత్రపు మార్పు కాదని, దళితుల సమగ్ర అభివృద్ధిని పరిపాలనా యంత్రాంగంలో కేంద్రబిందువుగా ఉంచిన ఒక గొప్ప పరిపాలనా విప్లవమని ఆయన అభివర్ణించారు. సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల వంటి వర్గాలను ప్రధాన అభివృద్ధి ప్రవాహంలోకి తీసుకు రావడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా రంగంలో తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న అంకితభావం అద్భుతమైన ఫలితాలను ఇస్తోంది.ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థులకు అండగా నిలుస్తూ, పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద రూ.574.74 కోట్లు వెచ్చించి 3,39,731 మంది విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పించడం విద్యా సమానత్వానికి నిదర్శనం. అలాగే, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల పునాదిని బలోపేతం చేసేందుకు ప్రీ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.66.31 కోట్లు ఖర్చు చేసి 73,666 మందికి లబ్ధి చేకూర్చడం ద్వారా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కావు, అవి తెలంగాణలో వేల సంఖ్యలో కుటుంబాల తలరాతను మారుస్తున్న దృశ్యాలు.అంతర్జాతీయ స్థాయి విద్యావకాశాలు కేవలం ఉన్నత వర్గాలకే పరిమితం కాకూడదనే ఆకాంక్షతో అమలవుతున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం గురించి మంత్రి చేసిన ప్రస్తావన సదస్సులో అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణ కుటుంబాలకు చెందిన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేలా రూ.103.49 కోట్లు వెచ్చించి 564 మందికి అవకాశాలు కల్పించడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని ప్రపంచ వేదికలపైకి తీసుకెళ్లింది. దీనికి అదనంగా, సివిల్ సర్వీసెస్ వంటి అత్యున్నత పోటీ పరీక్షల్లో అణగారిన వర్గాల యువత రాణించేలా టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్స్ ద్వారా రూ.24.53 కోట్లు వెచ్చించి 2,426 మందికి ప్రపంచ స్థాయి కోచింగ్ అందించడం విశేషం. దీనివల్ల పరిపాలనా వ్యవస్థలో సామాజిక సమతుల్యత ఏర్పడుతుందని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోంది. ఇక రాష్ట్రంలోని ఎస్సీ హాస్టళ్ల నిర్వహణ కోసం రూ.628.42 కోట్లు ఖర్చు చేస్తూ, 2,26,950 మంది విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల మానేసే (డ్రాపౌట్స్) సంఖ్య గణనీయంగా తగ్గింది. నాణ్యమైన విద్యా సౌకర్యాలు పేద విద్యార్థులకు చేరువవ్వడం ద్వారా ఒక విద్యావంతులైన సమాజం రూపుదిద్దు కుంటోంది. సామాజిక భద్రత మరియు సామాజిక సంస్కరణల దిశగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. కులరహిత సమాజ స్థాపన కోసం కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ 1,723 జంటలకు రూ.43.06 కోట్లు అందించడం ద్వారా సామాజిక విద్వేషాలను తగ్గించే ప్రయత్నం జరుగుతోంది. అలాగే, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 47,539 మంది లబ్ధిదారులకు రూ.476.15 కోట్లు పంపిణీ చేసి పేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రభుత్వం పెద్దన్నగా అండగా నిలుస్తోంది. యువత స్వయం ఉపాధి కోసం "రాజీవ్ యువ వికాసం" వంటి పథకాల ద్వారా బ్యాంక్ లింక్డ్ మరియు నాన్ బ్యాంక్ ఆధారిత సబ్సిడీలు అందిస్తూ, యువతను కేవలం ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ ప్రదాతలుగా తీర్చిదిద్దుతోంది. ఎస్సీఎస్‌డీఎఫ్ చట్టం అమలులో తెలంగాణ చూపుతున్న పారదర్శకత ప్రశంసనీయం. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటివరకు రూ.31,763.63 కోట్లు ఈ చట్టం కింద ఖర్చు చేయడమే కాకుండా, 2025--26 ఆర్థిక సంవత్సరానికి రూ.40,231.62 కోట్ల భారీ కేటాయింపులు చేయడం ద్వారా సంక్షేమ రంగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి వెల్లడవుతోంది. ప్రతి పైసాను లక్ష్యబద్ధంగా వినియోగించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థలు నిధుల దుర్వినియోగాన్ని అరికడుతున్నాయి.చట్టబద్ధమైన హక్కుల పరిరక్షణలో భాగంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ప్రత్యేక కోర్టులు మరియు మొబైల్ కోర్టుల ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవడం ద్వారా బలహీన వర్గాల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతోంది. ముఖ్యంగా "తెలంగాణ ఎస్సీ రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్స్ యాక్ట్ -- 2025" అమలు ద్వారా రిజర్వేషన్ల పంపిణీలో సమానత్వాన్ని తీసుకు రావడం ఒక చారిత్రాత్మక ముందడుగు .విద్యా ప్రమాణాల విషయానికి వస్తే, టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ ఆధ్వర్యంలోని 268 గురుకులాల్లో చదువుతున్న 1,52,701 మంది విద్యార్థులు ఎస్సెస్సీలో 97.71 శాతం ఉత్తీర్ణత సాధించడం, నీట్, జేఈఈ వంటి జాతీయ పరీక్షల్లో ప్రతిభ కనబరచడం ప్రభుత్వ విద్యా వ్యవస్థకు లభించిన అతిపెద్ద గుర్తింపు. పాలనలో సాంకేతికతను జోడించి ఈ-ఆఫీస్, డీబీటీ వంటి విధానాల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ చేస్తూ, జియో ట్యాగింగ్ ద్వారా పథకాలను పర్యవేక్షించడం వల్ల అవినీతికి ఆస్కారంలేకుండా పోయింది. ఈ డిజిటల్ పారదర్శకతను జాతీయ ప్రతినిధులు సైతం కొనియాడటం తెలంగాణకు గర్వకారణం.దివ్యాంగుల సంక్షేమం కోసం "చేయూత" పింఛన్ల రూపంలో 4.74లక్షల మందికినెలకు రూ.4,016 చొప్పున ఏడాదికి రూ.2,288 కోట్లు వెచ్చించడం, వృద్ధులకు రూ.3,958 కోట్ల పింఛన్లు అందించడం వంటివి మానవీయ కోణంలో తెలంగాణ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయాణానికి నిదర్శనాలు. అదేవిధంగా, సమాజంలో వివక్షకు గురవుతున్న ట్రాన్స్‌జెండర్ల కోసం 32 "మైత్రి క్లినిక్స్" ఏర్పాటు చేసి, వారిని సామాజిక ప్రధాన ప్రవాహంలోకి తీసుకు రావడానికి నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఇవ్వడం అభ్యుదయకరమైన చర్య. వ్యసన నిర్మూలన కోసం 2.47 కోట్ల మందికి అవగాహన కల్పించడం, 36 ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం వంటివి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధను చాటుతున్నాయి. చండీగఢ్ చింతన్ శివిర్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రసంగం కేవలం గణాంకాల నివేదికగా కాకుండా, ఒక రాష్ట్రం తన ప్రజల ఆత్మగౌరవాన్ని, సామాజిక హోదాను పెంచడానికి ఏ విధంగా కృషి చేస్తుందో చాటి చెప్పింది. కేంద్ర--రాష్ట్రాల సమన్వయంతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సామాజిక న్యాయాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో తెలంగాణ నేడు దేశానికే ఒక 'సంక్షేమ పాఠశాల'గా నిలిచింది. సంక్షేమాన్ని కేవలం ఉచిత పథకాలుగా కాకుండా, సామాజిక మార్పుకు మరియు ఆర్థిక సాధికారతకు శక్తివంతమైన ఇంధనంగా మలుస్తూ తెలంగాణ సాగిస్తున్న ఈ ప్రస్థానం అభినందనీయం.

# ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**-అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా పకడ్బందీ చర్యలు**

**-నియోజకవర్గస్థాయి సమావేశంలో కలెక్టర్ చిత్ర మిశ్రా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 2 :** పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని.. అందులో భాగంగా శాఖల వారీగా సమస్యలు పరిష్కరిస్తూ అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చిత్రమిశ్రా పేర్కొన్నారు. శనివారం గంగాధర మండలం పాపాయ పల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చొప్పదండి నియోజకవర్గం స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షుడు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్, నియోజకవర్గస్థాయి క్లస్టర్ ఆఫీసర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్,వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. స్త్రీ శిశు సంక్షేమం,స్థానిక సంస్థలు, ఇందిరమ్మ ఇల్లు, ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. జిల్లా,మండల, గ్రామస్థాయి భారీగా దరఖాస్తులు పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రభుత్వ పథకాలు పొందిన, పొందుతున్న లబ్ధిదారుల వివరాలు వివరించారు. రైతు బీమా,కళ్యాణి లక్ష్మి,రైతు భరోసా, మహాలక్ష్మి,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చేయూత పెన్షన్లు , అంగన్వాడి కేంద్రాల సేవలు, ఆయిల్ ఫామ్ సాగు వివరాలు వివరించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. గతంలో రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం ఇచ్చేవారని..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్నబియ్యం ఇస్తూ పేదల కడుపు నింపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు, గృహలక్ష్మి, అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ, తదితర పథకాలు.. త్వరలో ప్రవేశ పెట్టే పథకాలను వివరించారు. గత ప్రభుత్వం వరి వేసుకుంటే ఉరేనని చెప్పిందని.. సన్న రకాలకు 500 బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటున్నామని వివరించారు. దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని.. విద్యారంగాన్ని తీర్చిదిద్దేందుకు నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జేఎన్టీయూ ఇస్తే.. నేడు మరిన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రాజెక్టులు పూర్తి చేస్తాం నియోజకవర్గంలోని ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల పాదాలు కడుగుతానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తయితే చొప్పదండితోపాటు వేముల వాడ నియోజకవర్గాలకు సాగునీటి కష్టాలు తప్పుతాయన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు భూసేకరణకు 23.5 కోట్లు మంజూరు చేశారని..మరో 20కోట్లు త్వరలో విడుదల అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తా నని అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పాలన చేస్తున్నట్లు వివరిం చారు. చొప్పదండి ప్రజలు మాకు దేవుళ్ల తో సమానమని నన్ను గెలిపించినం దుకు చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవ చేస్తానని పేర్కొన్నారు.

**కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది రావద్దు..**

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని..వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్, ఇతర అధికారులను కోరారు. క్షేత్రస్థాయిలో కేంద్రాలను తనిఖీ చేసి వాస్తవాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. తాను కూడా కేంద్రాలను తనిఖీ చేస్తానని.. గత ప్రభుత్వంలో మాదిరి ఇష్టానుసారం తూకంలో కోతలు విధించొద్దని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కలెక్టర్ చిత్రా మిశ్రా, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,వివిధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.